ఆర్ఎన్ఐ/2009/ 28733

స్థాపితం : 2003

ఆంధ్రనాడు

తెలుగు దినపత్రిక

సంపుటి : 22 | సంచిక: 60 తిరుపతి | తేది : మంగళవారం 02 జూన్ 2026 | పేజీలు : 08 | ధర : రూ.6 | PUBLISHED FROM TIRUPATI, CHITTOOR, ANNAMAIAH, ANANTHAPUR DISRICTS

కడుపు మంటతోనే వైసీపీ కుట్రలు

- తుని సభలో చంద్రబాబు ఫైర్
- వైసీపీని ఏకిపారేసిన సీఎం చంద్రబాబు
- సుపరిపాలన చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శలు
- నంద్యాలలో వైఎస్ విగ్రహాన్ని ధ్వంసం చేసింది వైసీపీ కార్యకర్తేనని ఆరోపణ
- కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.65,887 కోట్లకు పైగా పెన్షన్లు పంపిణీ చేశామని వెల్లడి

తుని - ఆంధ్రనాడు, జూన్ 01

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలనా యజ్ఞం చేస్తుంటే, ఓటమిని జీర్ణించుకోలేని వైసీపీ నేతలు రాక్షసుల్లా ఆటంకాలు సృష్టిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం కోల్పోయిన కడుపు మంటతోనే రాష్ట్రంలో విద్వేషాలు రగిల్చేందుకు అడుగడుగునా కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలోని చామవరంలో సోమవారం జరిగిన 'పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలను ఏకిపారేశారు.

సుపరిపాలన చూసి ఓర్వలేకే కుతంత్రాలు

గత ఐదేళ్ల పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు రాత్రింబవళ్లు శ్రమిస్తుంటే, వైసీపీ ఇంకా విధ్వంసాన్ని కొనసాగించే ప్రయత్నంలోనే ఉందని చంద్రబాబు విమర్శించారు. "సుపరిపాలన చూసి ఓర్వలేక గొడ్డలి పార్టీ కుట్రలు చేస్తోంది. వివేకానంద రెడ్డిని గొడ్డలితో నరికి చంపి

- మిగతా 2లో..

సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త న్యాయమూర్తుల నియామకం

- నలుగురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, ఒక సీనియర్ న్యాయవాదికి పదోన్నతి
- సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులను ఆమోదించిన కేంద్ర ప్రభుత్వం
- 'ఎక్స్' వేదికగా నియామకాలను ప్రకటించిన కేంద్ర న్యాయశాఖ మంత్రి
- పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ఇటీవల పెంచిన జడ్జీల సంఖ్య

2లో

సమర్థ నాయకత్వం, వేగవంతమైన పాలనే

ఏపీ ప్రగతికి కారణం

- ముంబైలో బ్యాంక్ ఆఫ్ అమెరికా సదస్సులో పాల్గొన్న మంత్రి లోకేష్
- డేటా సెంటర్లపై అపోహలు వీడాలి.. ఏఐలో ఏపీని అగ్రస్థానంలో నిలుపుతాం
- మూడు ఆర్థిక ప్రాంతాల అభివృద్ధి.. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- 2028 నాటికి అమరావతి ప్రభుత్వ కోర్ నిర్మాణం పూర్తి చేస్తాం

ముంబై- ఆంధ్రనాడు, జూన్ 01

సమర్థవంతమైన నాయకత్వం, నిర్ణయాలు తీసుకోవడంలో వేగం వంటి అంశాలు ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలబెట్టాయని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. బ్యాంక్ ఆఫ్ అమెరికా ఆధ్వర్యంలో ముంబైలో సోమవారం నిర్వహించిన '2026 ఇండియా కాన్ఫరెన్స్'లో ఆయన పాల్గొన్నారు. 'అభివృద్ధికి కొత్త సరిహద్దులు' అనే పేరుతో జరిగిన ఈ సదస్సులో భాగంగా "భారతదేశాన్ని భవిష్యత్తుకు సిద్ధం చేయడం – ఆంధ్రప్రదేశ్ అనుభవం" అనే అంశంపై నిర్వహించిన ఫైర్‌సైడ్ చాట్‌లో లోకేష్ ప్రసంగించారు. కంట్రీ ఎగ్జిక్యూటివ్ విక్రమ్ సాహు సమన్వయకర్తగా వ్యవహరించిన ఈ

కార్యక్రమంలో లోకేష్, రాష్ట్ర ప్రగతి ప్రస్థానాన్ని, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు.

ప్రగతికి మూడు మూలస్తంభాలు

ఆంధ్రప్రదేశ్ ప్రగతికి ప్రధానంగా మూడు కారణాలు ఉన్నాయని లోకేష్ వివరించారు. "మొదటిది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సమర్థ నాయకత్వం. నగరాలను నిర్మించడంలో, పారిశ్రామిక ఎకో సిస్టమ్‌లను అభివృద్ధి చేయడంలో ఆయనకు ఆయనే సాటి. ఒకప్పుడు సైబరాబాద్‌తో నిరూపించిన ఆయన, ఇప్పుడు అదే దార్శనికతతో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో

- మిగతా 2లో..

మహారాష్ట్ర ముఖ్యమంత్రితో

ఏపీ మంత్రి నారా లోకేష్ భేటీ

- ముంబైలో మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్‌తో నారా లోకేష్ భేటీ
- ఏపీలో పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధిపై చర్చలు
- ఎయిర్‌ట్రంక్ సీఈఓతో సమావేశమై వైజాగ్‌కు ఆహ్వానం
- విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు సానుకూలంగా స్పందించిన ఎయిర్‌ట్రంక్
- ఏపీకి ఐటీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా పర్యటన

ముంబై- ఆంధ్రనాడు, జూన్ 01

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ముంబైలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన సోమవారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో సమావేశమయ్యారు.

- మిగతా 2లో..

ఏపీలో సహా వివిధ రాష్ట్రాల్లో రాజ్యసభ ఎన్నికలు..

- షెడ్యూల్ విడుదల
- దేశవ్యాప్తంగా 27 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభం
- ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ద్వైవార్షిక ఎన్నికలు
- బీహార్, కర్ణాటకలో శాసనమండలి స్థానాలకు కూడా ఎన్నికలు
- జూన్ 18న పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు
- కేంద్ర ఎన్నికల సంఘం అధికారికంగా నోటిఫికేషన్ జారీ

అమరావతి - ఆంధ్రనాడు, జూన్ 01

దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఖాళీ అవుతున్న 27 రాజ్యసభ స్థానాలు, మూడు రాష్ట్రాల్లోని శాసనమండలి స్థానాల భర్తీకి ఎన్నికల ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ)

- మిగతా 2లో..

టీడీపీ కార్యకర్తలను వేధించిన

సీఐపై వేటు తప్పదు

- పాయకరావుపేట సీఐ శంకర్ రావుపై చర్యలు తప్పవని మంత్రి అనిత హెచ్చరిక
- సీఐ గతంలో టీడీపీ కార్యకర్తలను వేధించారని ఆరోపణలు
- కార్యకర్తలు ఉంటేనే పార్టీ ఉంటుందని వ్యాఖ్య
- వివాదాస్పద అధికారి నియామకంపై వెల్లువెత్తిన విమర్శలు

అమరావతి - ఆంధ్రనాడు, జూన్ 01

పాయకరావుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) సాకేటి శంకర్ రావుపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. సీఐ శంకర్ రావు వ్యవహారశైలి, గతంలో ఆయనపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఓ పత్రికలో వచ్చిన కథనంపై ఆమె స్పందించారు. సోమవారం అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ విషయం వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ

- మిగతా 2లో..

దక్షిణ కోస్తా రైల్వే జోన్

కార్యకలాపాలు ఆరంభం

-నెరవేరిన 4 దశాబ్దాల కల

గ్రేటర్ విశాఖ - ఆంధ్రనాడు, జూన్ 01

విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలకు రైల్వే ఉన్నతాధికారులు సోమవారం శ్రీకారం చుట్టారు. దీంతో దాదాపు నాలుగు దశాబ్దాల నాటిమాట ఇప్పటికి నెరవేరినట్టయింది. పూర్తిస్థాయి కార్యకలాపాలు సాగించడం కోసం ఇంకా సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. విశాఖ నగరంలోని సిరిపురం జంక్షన్ వద్దగల విఎంఆర్‌డిఎ డెక్ భవనం ఆరో అంతస్తులో జోన్ ప్రధాన కార్యాలయాన్ని సోమవారం ఆరంభించారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ జనరల్ మేనేజర్ సందీప్

మాథుర్, ముఖ్య ప్రజా సంబంధాల అధికారి వై.బాలాజీ కిరణ్, చీఫ్ పర్సనల్ ఆఫీసర్ ఎల్‌విఎస్‌ఎస్.ప్రాతుడు, ముఖ్య ఆర్థిక సలహాదారు పి.హరిప్రసాద్, ముఖ్య వాణిజ్య అధికారి (కోఆర్డినేషన్) డి.సత్యనారాయణ, ముఖ్య మెకానికల్ అధికారి డాక్టర్ అమిత్ గుప్తా తదితరులు హాజరయ్యారు.

- మిగతా 2లో..

పవన్ కల్యాణ్ సభకు అనుమతి నిరాకరణ...

- తీవ్రంగా స్పందించిన జనసేన పార్టీ
- పార్కింగ్ సమస్యను కూడా ఓ కారణంగా చూపి కార్యక్రమానికి బ్రేకులు
- ప్రభుత్వ నిర్ణయం అర్థరహితమంటూ జనసేన పార్టీ తీవ్ర ఆగ్రహం
- నిత్యం కార్యక్రమాలు జరిగే చోట తమకే ఎందుకు అడ్డంకులని ప్రశ్న
- కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే అనుమతి ఇవ్వలేదని పార్టీ ఆరోపణ

అమరావతి - ఆంధ్రనాడు, జూన్ 01

తెలంగాణలో పవన్ కల్యాణ్ తలపెట్టిన 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ'కు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై జనసేన పార్టీ తీవ్రంగా స్పందించింది.

- మిగతా 2లో..

సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త న్యాయమూర్తుల నియామకం

న్యూఢిల్లీ – ఆంధ్రనాడు, జూన్ 01

సర్వోన్నత న్యాయస్థానానికి ఐదుగురు కొత్త న్యాయమూర్తులు నియమితులయ్యారు. నలుగురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, ఒక సీనియర్ న్యాయవాదిని సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించాలంటూ కొలీజియం చేసిన సిఫార్సులకు కేంద్ర ప్రభుత్వం సోమవారం ఆమోదముద్ర వేసింది. ఈ నియామకాలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపినట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపుల అనంతరం రాజ్యాంగంలోని ఆర్టికల్ 124(2) ప్రకారం ఈ నియామకాలు జరిగాయని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మే 22, 27 తేదీల్లో జరిగిన సమావేశాల్లో సుప్రీంకోర్టు కొలీజియం ఈ ఐదుగురి పేర్లను పదోన్నతి కోసం కేంద్రానికి సిఫార్సు చేసింది. కొత్తగా నియమితులైన వారిలో పంజాబ్, హరియాణా హైకోర్టు చీఫ్ జస్టిస్ షీల్ నాగు, బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ చంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ సచ్‌దేవా, జమ్మూకశ్మీర్, లడఖ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ అరుణ్ పల్లి ఉన్నారు. వీరితో పాటు సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ వి. మోహనను కూడా నేరుగా సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పరిష్కరించే లక్ష్యంతో ఇటీవల కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచిన విషయం తెలిసిందే. ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) కాకుండా న్యాయమూర్తుల సంఖ్యను 33 నుంచి 37కి పెంచుతూ రాష్ట్రపతి ఆర్డినెన్స్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో తాజా నియామకాలకు ప్రాధాన్యత ఏర్పడింది. కొత్తగా నియమితులైన న్యాయమూర్తులు వివిధ హైకోర్టులలో విశేష అనుభవం ఉంది. జస్టిస్ నాగు 2011 నుంచి జస్టిస్ చంద్రశేఖర్, జస్టిస్ సచ్‌దేవా, జస్టిస్ పల్లి 2013 నుంచి న్యాయమూర్తులుగా సేవలందిస్తున్నారు. సీనియర్ అడ్వకేట్ మోహన సుప్రీంకోర్టులో రాజ్యాంగ, సివిల్, సర్వీస్ సంబంధిత కేసుల వాదనలో నిపుణురాలిగా పేరుగాంచారు. ఈ నియామకాలతో సుప్రీంకోర్టులో కార్యకలాపాలు మరింత వేగవంతం కానున్నాయి.

ఏపీలో సహా వివిధ రాష్ట్రాల్లో రాజ్యసభ ఎన్నికలు..

(మొదటిపేజీ తరువాయి)

ఈ మేరకు అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో సోమవారం ఉదయం 11 గంటల నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, నామినేషన్లు దాఖలు చేయడానికి జూన్ 8 చివరి తేదీ. జూన్ 9న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడానికి జూన్ 11 వరకు గడువు ఉంటుంది. జూన్ 18న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడిస్తారు. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, మణిపూర్, మేఘాలయ, రాజస్థాన్, అరుణాచల్ ప్రదేశ్, కర్ణాటక, మిజోరాం రాష్ట్రాల్లో మొత్తం 24 రాజ్యసభ స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు జరగనున్నాయి. వీటితో పాటు మహారాష్ట్ర, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాల్లో ఒక్కో రాజ్యసభ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించనున్నారు. ఇక శాసనమండలి ఎన్నికల విషయానికొస్తే, బీహార్‌లో 9, కర్ణాటకలో 7 స్థానాలకు ద్వైవార్షిక ఎన్నికలు జరగనున్నాయి. అలాగే బీహార్‌లో నితీశ్ కుమార్ రాజీనామాతో ఖాళీ అయిన ఒక ఎమ్మెల్సీ స్థానానికి కూడా ఉప ఎన్నిక జరగనుంది.

టీడీపీ కార్యకర్తలను వేధించిన సీఐపై వేటు తప్పదు

(మొదటిపేజీ తరువాయి)

సీఐగా శంకర్ రావు పనిచేశారని, ఆ సమయంలో వందలాది మంది టీడీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి, తీవ్రంగా వేధించారని జూన్ 1న 'ఈనాడు' పత్రికలో కథనం ప్రచురితమైంది. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష వంటి నేతలను కూడా ఆయన లక్ష్యంగా చేసుకున్నారని ఆ కథనంలో ఆరోపించారు. ఇంతటి వివాదాస్పద నేపథ్యం ఉన్న అధికారిని హోంమంత్రి సొంత నియోజకవర్గమైన పాయకరావుపేటలో నియమించడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ విమర్శలపై మంత్రి అనిత స్పందిస్తూ ఆ సీఐ వల్ల పలాస ప్రాంత కార్యకర్తలు ఎదుర్కొన్న ఇబ్బందులపై తనకు ఫిర్యాదులు అందాయని తెలిపారు. "కార్యకర్తలు ఉంటేనే పార్టీ ఉంటుంది. వారిని గౌరవించుకోవడం నా ప్రథమ కర్తవ్యం. కార్యకర్తల వల్లే నేను నా నియోజకవర్గంలో పనిచేయగలుగుతున్నా" అని ఆమె అన్నారు. అధికారుల గత చరిత్రపై కొన్నిసార్లు ముందస్తు సమాచారం ఉండకపోయినా, ఈ విషయంలో మాత్రం కచ్చితంగా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. మే 2న పాయకరావుపేట సీఐగా శంకర్ రావు బాధ్యతలు చేపట్టడం ఈ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది.

మహారాష్ట్ర ముఖ్యమంత్రితో మంత్రి నారా లోకేష్ భేటీ

(మొదటిపేజీ తరువాయి)

ముంబైలోని వర్షా బంగ్లాలో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో లోకేష్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఫడ్నవీస్ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. లోకేష్ ఆయనకు తిరుమల శ్రీవారి ప్రతిమ, మంగళగిరి శాలువా బహూకరించగా, ఫడ్నవీస్ గణేశుడి విగ్రహాన్ని అందజేశారు. ఇరు రాష్ట్రాల మధ్య ద్వైపాక్షిక అంశాలు, ఏపీలో పెట్టుబడులు, వ్యాపార అనుకూల విధానాలు, విద్యా సంస్కరణలపై వారు చర్చించుకున్నారు. లోకేష్ తన ముంబై పర్యటనలో, ఎయిర్‌ట్రంక్ సీఈఓ రాబిన్ ఖుదాతో లోకేష్ సమావేశమై విశాఖపట్నం ప్రాధాన్యతను వివరించారు. వైజాగ్‌ను ఐటీ, ఏఐ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని, ఇప్పటికే గూగుల్, రిలయన్స్ వంటి సంస్థలు ఏఐ డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు. విశాఖలో కొత్త క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలని ఎయిర్‌ట్రంక్‌ను లోకేష్ ప్రత్యేకంగా కోరారు. లోకేష్ ప్రజెంటేషన్, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై ఎయిర్‌ట్రంక్ సీఈఓ సానుకూలంగా స్పందించారు. విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు అవకాశాలను తీవ్రంగా పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీ ఐటీ రంగంలోకి పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా లోకేష్ ఈ పర్యటనలు చేపడుతున్నారు.

కడుపు మంటతోనే వైసీపీ కుట్రలు

(మొదటిపేజీ తరువాయి)

గుండెపోటు డ్రామా ఆడారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి కోడికత్తి, గులకరాయి నాటకాలతో ప్రజలను మోసం చేశారు. ఇప్పుడు అధికారం కోల్పోయాక కూడా వారి బుద్ధి మారలేదు" అని మండిపడ్డారు. ఇటీవల జరిగిన పలు ఘటనలను ప్రస్తావిస్తూ వైసీపీ కుట్రలను ఆయన ఎండగట్టారు. "పరామర్శకు వెళుతూ సొంత కార్యకర్త సింగయ్యను కారు కింద తొక్కి చంపి పొదల్లో పడేశారు. ఇటీవల కడపకు చెందిన ఓ పాస్టర్‌ను పంపి మాపై హత్యాయత్నం డ్రామా ఆడారు. అంతకుముందు పాస్టర్ ప్రవీణ్ మద్యం తాగి ప్రమాదంలో చనిపోతే, దాన్ని కూడా మాకు అంటగట్టాలని చూశారు. సీసీకెమెరాలతో ఈ కుట్రలు బట్టబయలత్తూయ్యాయి. సాక్షాత్తు తిరుమల కొండపై సాక్షి మీడియా ప్రతినిధులే మద్యం బాటిళ్లు పడేసి అపవిత్రం చేసేందుకు ప్రయత్నించారు. కడపలో పెద్ద దస్తగిరిని ఆస్తుల వివాదంలో వైసీపీ వారే హత్య చేసి, టీడీపీపై నెపం మోపజూశారు. చివరికి నంద్యాలలో రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసింది కూడా వైసీపీ కార్యకర్తే. అందుకే ఆ వార్తను సాక్షి పత్రికలో రాయలేదు. కాకినాడలో దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీకి వైసీపీ సన్మానాలు చేసింది. ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్న వారి ఆటలు సాగనీయం" అని చంద్రబాబు హెచ్చరించారు.

విధ్వంసం నుంచి ప్రజలకు విముక్తి

జూన్ 4వ తేదీ రాష్ట్ర చరిత్రలో విధ్వంసం నుంచి ప్రజలకు విముక్తి కలిగిన రోజుగా నిలిచిపోతుందని ముఖ్యమంత్రి అన్నారు. "గత పాలనలో ప్రజలు బహిరంగంగా నవ్వాలన్నా భయపడే పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆ భయం పోయింది. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి పేదల కోసం పనిచేస్తున్నాం. రూ.10 లక్షల కోట్ల అప్పులున్నా, పెన్షన్లను రూ.1,000 పెంచి రూ.4,000 చేశాం. దివ్యాంగులకు రూ.6,000, ఆరోగ్య పెన్షన్లను రూ.10,000, రూ.15,000కు పెంచాం. 2024 జూలై నుంచి ఇప్పటివరకు రూ.65,887 కోట్లు ఎన్టీఆర్ భరోసా కింద అందించాం. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు ఇవ్వడం లేదు," అని చంద్రబాబు వివరించారు. బటన్ నొక్కితే పైశాచిక ఆనందం తప్ప, ప్రజల కష్టాలు తెలియవని, అందుకే ప్రతీ నెలా ఒకటో తేదీన నేరుగా ప్రజల వద్దకే వచ్చి పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు.

సంక్షేమంతో పాటు ఉపాధి, అభివృద్ధి

సంక్షేమంతో పాటు అభివృద్ధి, సుపరిపాలన అందిస్తూనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. "23 నెలల్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తాం. కాకినాడ సమీపంలో రూ.80 వేల కోట్లతో గ్రీన్ అమ్మోనియా పరిశ్రమ, అనకాపల్లి వద్ద ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సిటీ, విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వస్తున్నాయి. పీఎం సేతు కింద ఏటా 25 వేల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తాం. కేంద్ర సహకారంతో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పునరుద్ధరించాం. ఎన్నో ఏళ్ల కల అయిన విశాఖ రైల్వే జోన్ కూడా సాకారమైంది" అని ముఖ్యమంత్రి ప్రకటించారు. పోలవరం ఎడమ కాలువను జూలైలోగా పూర్తి చేసి విశాఖకు నీరందిస్తామని హామీ ఇచ్చారు.

ఆదర్శ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించడమే లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "పాఠశాలల్లో సంస్కరణలు తెచ్చి నాణ్యమైన విద్యను అందిస్తాం. ఖరీదైన వైద్యం కోసం అప్పులపాలు కాకుండా 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' తెస్తున్నాం. 'సంజీవని' పేరుతో ప్రతి ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేసి, ప్రివెంటివ్, ప్రిడిక్టివ్, క్యూరేటివ్ విధానంలో రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతాం," అని తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ ద్వారా రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలబెడతామని, శ్రీకాకుళం, అమరావతి, తిరుపతి కేంద్రంగా మూడు రీజియన్లను సమానంగా అభివృద్ధి చేస్తామని పునరుద్ఘాటించారు.

దివ్యాంగుడిని ఆప్యాయంగా పలకరించిన చంద్రబాబు

సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గించి, పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకే 'పీ4' (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మార్గదర్శులుగా నిలుస్తున్న 'బంగారు కుటుంబాల'తో ఆయన మాట్లాడారు. అనంతరం, వేదిక వద్దకు వచ్చిన ఓ దివ్యాంగ అభిమానిని ఆప్యాయంగా పలకరించి, అతని భుజంపై చేయి వేసి ఫొటో దిగారు. అతనికి ప్రభుత్వ సహకారం అందించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పి. నారాయణ, ఎమ్మెల్యే యనమల దివ్య, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సమర్థ నాయకత్వం, వేగవంతమైన పాలనే ఏపీ ప్రగతికి కారణం

(మొదటిపేజీ తరువాయి)

నడిపిస్తున్నారు" అని పేర్కొన్నారు. రెండోది, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అని తెలిపారు. "విశాఖకు గూగుల్ ఏఐ డేటా సెంటర్‌ను తీసుకువచ్చాం. గ్రీన్ స్టీల్ రంగంలో దేశంలోనే అతిపెద్ద ఎఫ్‌డీఐలలో ఒకటైన ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టును కేవలం 17 నెలల్లోనే ప్రారంభించగలిగాం. ఈ వేగమే మమ్మల్ని ఇతర రాష్ట్రాల కంటే భిన్నంగా నిలుపుతోంది" అని అన్నారు. ఇక మూడోది, రాష్ట్రంలో 'డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్' ఉండటమని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని ఆయన స్పష్టం చేశారు.

ఏఐ, డేటా సెంటర్లే భవిష్యత్తు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలపడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని లోకేష్ తెలిపారు. "రాష్ట్రవ్యాప్తంగా 6.5 గిగావాట్ల సామర్థ్యంతో మల్టీ గిగావాట్ డిజిటల్ హబ్‌ను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో భాగంగానే కేవలం 13 నెలల్లోనే గూగుల్ డేటా సెంటర్‌ను ఏపీకి తీసుకువచ్చాం. పాలసీ రూపకల్పన, కేబుల్ ల్యాండింగ్ స్టేషన్, భూమి గుర్తింపు వంటి అంశాల్లో సమష్టిగా పనిచేయడం వల్లే ఇది సాధ్యమైంది" అని వివరించారు. డేటా సెంటర్ల ద్వారా కేవలం ఆర్థిక వృద్ధే కాకుండా, పవర్ ఎలక్ట్రానిక్స్, ఎయిర్ కండిషనింగ్ వంటి అనుబంధ పరిశ్రమలు కూడా వస్తాయని, తద్వారా ఉద్యోగ కల్పన పెరుగుతుందని అన్నారు.

డేటా సెంటర్లపై అపోహలు వద్దు

డేటా సెంటర్లపై ప్రజల్లో ఉన్న భయాలను, అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందని లోకేష్ అభిప్రాయపడ్డారు. "కొందరు డేటా సెంటర్లు మంచివంటే, మరికొందరు చెడ్డవంటారు. వాస్తవాలను గణాంకాలతో వివరించాలి. ఉదాహరణకు, ప్రతి ఏటా గోదావరి నుంచి దాదాపు 3 వేల టీఎంసీల నీరు సముద్రంలో వృథాగా కలిసిపోతోంది. మనం నిర్మించాలనుకుంటున్న 6.5 గిగావాట్ల డేటా సెంటర్లకు అవసరమయ్యేది కేవలం ఒక్క టీఎంసీ నీరు మాత్రమే. ఒక గిగావాట్ థర్మల్ పవర్ ప్లాంట్, ఒక గిగావాట్ డేటా సెంటర్ కంటే 7 రెట్లు ఎక్కువ నీటిని వినియోగిస్తుంది. కానీ చర్చంతా డేటా సెంటర్ల గురించే జరుగుతోంది. ఈ విషయాలను యువతకు వివరించి, వారిలో ధైర్యం నింపాలి" అని అన్నారు.

యువతకు నైపుణ్యం, ఉపాధి కల్పనే లక్ష్యం

ఏఐ వల్ల కొన్ని ఉద్యోగాలు మారతాయే తప్ప, ఉపాధి అవకాశాలు తగ్గవని లోకేష్ భరోసా ఇచ్చారు. "ఉద్యోగాలు వెతుక్కునే యువతను కాకుండా, ఉద్యోగాలు సృష్టించే యువతను తయారు చేయడమే మా లక్ష్యం. అందుకే సీఎం చంద్రబాబు నాకు విద్య, ఐటీ శాఖలను కలిపి అప్పగించారు. ఏఐ, మెషిన్ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్ వంటి ఆధునిక సాంకేతికతలకు అనుగుణంగా మన పాఠ్య ప్రణాళికను మారుస్తున్నాం" అని వివరించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు.

ప్రపంచస్థాయి నగరంగా అమరావతి

చంద్రబాబు ఒకప్పుడు సైబరాబాద్‌ను నిర్మిస్తే, ఇప్పుడు అమరావతిని నిర్మిస్తున్నారని లోకేష్ అన్నారు. "రైతుల నుంచి 33 వేల ఎకరాల భూమిని సేకరించి, పూర్తిస్థాయి గ్రీన్‌ఫీల్డ్ నగరాన్ని నిర్మిస్తున్నాం. 2019లో ప్రభుత్వం మారడంతో పనులు నెమ్మదించినా, ఇప్పుడు మళ్లీ వేగం పుంజుకున్నాయి. 2028 నాటికి ప్రభుత్వ కోర్ సిద్ధమై దేశానికి అంకితం చేస్తాం. ఇప్పటికే విట్, ఎస్ఆర్ఎం వంటి సంస్థలు అక్కడ ఉన్నాయి. బిట్స్ పిలానీ తమ క్వాంటం క్యాంపస్‌ను అమరావతిలోనే నిర్మిస్తోంది. ఇది దేశంలోనే ఒక ప్రపంచ స్థాయి నగర నిర్మాణానికి జరుగుతున్న అద్భుత ప్రయత్నం," అని లోకేష్ తన ప్రసంగాన్ని ముగించారు. రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉన్నప్పుడే దేశం గెలుస్తుందని, ఆశించిన మార్పు కోసం యువత రాజకీయాల్లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ఆరంభం

(మొదటిపేజీ తరువాయి)

జోన్ కార్యకలాపాల ప్రారంభం సందర్భంగా సిబ్బంది స్వీట్లు పంచిపెట్టారు. చిరకాల ఆకాంక్ష నెరవేరింది : రామ్మోహన్ నాయుడు విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఇచ్చాపురం సరిహద్దు ప్రాంతమైన ఎ.ఎస్ పేట సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద సౌత్ కోస్ట్ రైల్వే జోన్ బోర్డును ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ... విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ అధికారిక పరిపాలన నేటి నుంచి ప్రారంభమైందని వెల్లడించారు. విశాఖ రైల్వే జోన్ సాధన కోసం 12 ఏళ్లుగా సాగించిన సుదీర్ఘ పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రజా ఉద్యమాల ఫలితమే 1990వ దశకం నుంచీ అనేక ప్రజా ఉద్యమాల ఫలితంగా జోన్ కల సాకారమైంది. భువనేశ్వర్ కేంద్రంగా జోన్ ఇప్పటివరకూ ఉండగా తాజా ప్రక్రియతో విశాఖకు మారింది. 2014 విభజన చట్టంలోనూ రైల్వేజోన్ హామీ ఉంది. 2017కు ముందు నుంచి ప్రధాని మోడీ రైల్వేజోన్ విశాఖకు వస్తుందంటూ ఊరిస్తూనే వచ్చారు. ఈ ఏడాది జనవరి 8న జోన్ కు ఆయన వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. సుమారు 3501 కిలోమీటర్ల పరిధిలో 385 రైల్వేస్టేషన్‌లు ఈ జోన్ లో ఉంటాయి. 17 వేల మంది సిబ్బంది ఉండనున్నారు. ఏటా రూ.17300 కోట్లు ఆదాయ అంచనాతో ఈ జోన్ ఏర్పాటైంది. దేశంలో ఇది 18వ రైల్వేజోన్. దీనిపై ఈ ఏడాది మే 5న రైల్వే బోర్డు గెజిట్‌ను విడుదల చేస్తూ రూ.170 కోట్లకు అనుమతులిచ్చింది. ఈ జోన్ పరిధిలో విశాఖపట్నం, గుంటూరు, గుంతకల్లు, విజయవాడ డివిజన్‌లు ఉంటాయి. అయితే అధికారికంగా రైల్వే నుంచి మీడియాకు ఎలాంటి సమాచారమూ ఇవ్వకుండా రహస్యంగా జోన్ కార్యకలాపాల ఆరంభ కార్యక్రమాన్ని నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. ?

పవన్ కల్యాణ్ సభకు అనుమతి నిరాకరణ...

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ చర్య పూర్తిగా అర్థరహితమని, రాజకీయ దురుద్దేశంతోనే తమ కార్యక్రమాన్ని అడ్డుకున్నారని పార్టీ వర్గాలు ఆరోపించాయి. వివరాల్లోకి వెళితే, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ – జనసేన సాధక్ సమ్మేళనం' పేరిట ఓ ఇండోర్ కార్యక్రమం నిర్వహించాలని జనసేన పార్టీ నిర్ణయించింది. సుమారు 2000 మంది పార్టీ క్రియాశీలక కార్యకర్తలతో గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ హాల్‌లో ఈ సమావేశం తలపెట్టారు. రాష్ట్ర అభివృద్ధిలో జనసేన పాత్ర, భవిష్యత్ కార్యాచరణ, పార్టీ బలోపేతం వంటి అంశాలపై శ్రేణులకు దిశానిర్దేశం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. అయితే, పార్కింగ్ సమస్యను కారణంగా చూపుతూ ప్రభుత్వం ఈ సభకు అనుమతి నిరాకరించింది. ఈ నిర్ణయాన్ని జనసేన తీవ్రంగా తప్పుబట్టింది. నిత్యం ఎన్నో సాంస్కృతిక, రాజకీయ, కార్పొరేట్ సమావేశాలు జరిగే సంధ్య కన్వెన్షన్‌లో, కేవలం తమ కార్యక్రమానికే పార్కింగ్ సమస్యను కారణంగా చూపడం సహేతుకం కాదని పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యల వివాదం ముగిసిపోయిన అధ్యాయమని, ఆయనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారని జనసేన గుర్తుచేసింది. ఈ అంశంపై ఏపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు ఉండబోవని స్వయంగా పవన్ కల్యాణ్ స్పష్టం చేశారని వెల్లడించింది. అయినప్పటికీ, ఆ వ్యవహారాన్ని సాకుగా చూపి సభను అడ్డుకోవడం సరికాదని పార్టీ వర్గాలు అభిప్రాయపడ్డాయి.

ఆధార్ వివరాలివ్వడంపై పూర్తి నిషేధం లేదు

అమరావతి – ఆంధ్రనాడు, జూన్ 01

ఆధార్ చట్టంలోని సెక్షన్ 33(1) ప్రకారం ఆధార్ సమాచారాన్ని వెల్లడించడంపై సంపూర్ణ నిషేధం లేదని, కోర్టు ఆదేశాల మేరకు తగిన రక్షణ చర్యలతో సంబంధిత వివరాలను అందజేయవచ్చని హైకోర్టు స్పష్టం చేసింది. నకిలీ ఆధార్ సృష్టించి మోసపూరితంగా భూమిని వేరొకరి పేరు మీద రిజిస్ట్రేషన్ చేసిన కేసు దర్యాప్తులో భాగంగా నిందితుడి ఆధార్, బయోమెట్రిక్ వివరాలను పోలీసులకు అందజేయాలని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యుఐడిఎఐ)ను ఆదేశించింది.

ఆధార్ వివరాలు సేకరించవద్దంటూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేస్తూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ ఆర్ రఘునందనరావుతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది.

స్విమ్స్ ఆధ్వర్యంలో బైరాగిపట్టెడ పిహెచ్సీలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

ఆంధ్రనాడు, తిరుపతి, జూన్ 01 : శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో సోమవారం తిరుపతి బైరాగిపట్టెడ అర్బన్ పిహెచ్సీలో పింక్ బస్ ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై డాక్టర్లు చిత్రపటాల ద్వారా అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం పాప్ స్మియర్ పరీక్షలు నిర్వహించారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ ప్రొఫెసర్ మరియు పింక్ బస్ ప్రాజెక్టు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ అంజు డి ఆదె మార్గదర్శకత్వంలో నోడల్ ఆఫీసర్లు డాక్టర్ భవాని, డాక్టర్ శివసంతోష్ పర్యవేక్షణలో ఈ వైద్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాజారెడ్డి, కృష్ణా యాదవ్, యశ్వంత్, రవి, నళిని బాలాజీ, బైరాగిపట్టెడ అర్బన్ పిహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రేష్ఠ, పింక్ బస్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ హరిత, డాక్టర్ లావణ్య, ఏఎన్ఎంలు కిరణ్మయి, కృష్ణమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయండి

రేణిగుంట – ఆంధ్రనాడు, జూన్ 1 : బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని రైల్వే కార్మికులు సోమవారం డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ విభజన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కేంద్ర ప్రభుత్వము విశాఖపట్నం కేంద్రంగా చేసుకొని రైల్వే జోన్ ను మంజూరు చేయడం జరిగింది. దీంతో జూన్ ఈనెల 1వ తేదీ విశాఖపట్నం జోన్ ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా రైల్వే ముఖద్వారంలో మిఠాయిలు పంచి సంతోషం వ్యక్తం చేశారు. అలాగే బాలాజీ డివిజన్ ఏర్పాటుకు కూడా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలాజీ డివిజన్ ఆవశ్యకత గురించి డివిజన్ ఏర్పాటు వలన రాయలసీమ ప్రాంతం అన్ని విధాల అభివృద్ధి చెందుతుంది. బాలాజీ డివిజన్ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాలాజీ డివిజన్ సాధన కమిటీ కన్వీనర్ కె గిరిధర్, నాగేంద్ర, బి సుధాకర్, ఎన్ శ్రీనివాసులు మరియు రేణిగుంట రైల్వే పెన్షనర్స్ ఫెడరేషన్ చైర్మన్ శ్రీ ఎస్ హసన్ సాహెబ్, సెక్రెటరీ జి జయంత్ కుమార్, ట్రెజరర్ ఏ అన్బు, సహాయ కార్యదర్శులు ఏ రవీంద్రబాబు, జ్ఞాన శేఖర్, కే రంగయ్య, ఎస్కే మునీర్ భాష, టి సుబ్రహ్మణ్యం, వి షణ్ముగం, పోసిన వెంకటేశ్వర్లు , నగరం వెంకటరమణ, రేణిగుంట గ్రామపంచాయతీ ఎక్స్ సర్పంచి శ్రీ నగేష్, సి ఆర్ ఎస్ సెక్రటరీ శ్రీ కె బాబు, సి ఆర్ ఎస్ మజ్దూర్ యూనియన్ ప్రెసిడెంట్ కె సదాశివరెడ్డి, చైర్మెన్ కే బాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్గా నరసింహులు బాధ్యతలు

సత్యవేడు – ఆంధ్రనాడు, జూన్ 01: సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్గా నరసింహులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న నరసింహులు పదోన్నతిపై సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్గా నియమితులయ్యారు. ఈ నేపథ్యంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్గా నరసింహులు బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ క్రమంలో ప్రిన్సిపాల్ నరసింహులను కళాశాల అధ్యాపకులు పలువురు సాలువ కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నరసింహులు మాట్లాడుతూ కళాశాల అభ్యున్నతికి సాయి శక్తుల కృషి చేస్తానన్నారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాల పెంపు కోసం అధ్యాపకుల సహకారంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

రేణిగుంట సబ్-డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు: డీఎస్పీ వై. శ్రీనివాస రావు

రేణిగుంట – ఆంధ్రనాడు, జూన్ 1: రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ శాఖ అమలు చేస్తున్నట్లు రేణిగుంట డి.ఎస్.పి శ్రీనివాసరావు తెలిపారు. రేణిగుంట సబ్–డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా, తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, రేణిగుంట సబ్–డివిజన్ పరిధిలో జూన్ 1 వ తేదీ నుండి జూన్ నెల 30వ తేదీ వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్‌కు సంబంధించిన నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీసు శాఖ నుండి ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు మరియు ఇతర గుంపులుగా నిర్వహించే కార్యక్రమాలు నిర్వహించరాదని సూచించారు. రేణిగుంట సబ్–డివిజన్ పరిధిలోని రేణిగుంట, గాజులమండ్యం, ఏర్పేడు, రైల్వే కోడూరు, ఓబులవారిపల్లె, చిట్వేల్, పుల్లంపేట మరియు పెనగలూరు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని తెలిపారు. పై నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా తీసుకున్న ఈ నిర్ణయానికి ప్రజలు సహకరించాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు.

పెన్షన్లతోపాటు మొక్కల పంపిణీ

రేణిగుంట – ఆంధ్రనాడు, జూన్ 1: రేణిగుంట పట్టణం లో తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం పేదలకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం రెండు ప్రాంతాల్లో మొక్కలు ఏర్పాటు చేయాలని మొక్కలు అందించారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం రేణిగుంట బజారు వీధి లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి లబ్ధిదారుని ఇంటి వద్ద కే వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను పంపిణీ చేయడం జరిగింది. ఒక్కో సాధారణ పెన్షన్ లబ్ధిదారునికి రూ.4,000, వికలాంగుల పెన్షన్ లబ్ధిదారులకు రూ.6,000 సహా పలు రకాల పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా లబ్ధిదారులు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు క్లస్టర్ ఇంచార్జి డి.పుష్పనధన్, (డిపి) మైనారిటీ నాయకులు నవాబ్ యువ నాయకులు విద్యాసాగర్, అంబికాపతి, ఏలూమలై రెడ్డి, గౌస్ పాల్గొన్నారు.

అంగన్వాడి నియామక పత్రాలు పంపిణీ

సత్యవేడు – ఆంధ్రనాడు, జూన్ 01: అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని వడ్డించాలని సత్యవేడు జడ్పిటిసి, జడ్పీ స్త్రీశిశు సంక్షేమ శాఖ స్థాయి సంఘం సభ్యురాలు విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యం లో నూతనంగా నియమితులైన అంగన్వాడీ కార్యకర్తలకు, సహాయకులకు టిడిపి నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి సూచనల మేరకు జడ్పిటిసి నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యకరంగా ఎదుగుదల కోసం ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా బలవర్ధకమైన ఆహారాన్ని పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగానే అంగన్వాడి కేంద్రానికి వస్తున్న పిల్లలకు రుచికరమైన ఆహారాన్ని అందించే బాధ్యత అంగన్వాడి సహాయకులపై ఉన్నట్టు గుర్తు చేశారు. కొత్తగా నియమితులైన సహాయకులు వారి వృత్తి ధర్మాన్ని సక్రమంగా నిర్వర్తించాలన్నారు. అమలు చేస్తున్న వివిధ పథకాలను కూడా క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కూడా అంగన్వాడి కార్యకర్తలపై ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలు చేపట్టిందన్నారు. అ

యితే అంగన్వాడి కేంద్రాలకు వస్తున్న పిల్లల్లో క్రమశిక్షణ పెంపొందించాలన్నారు. ప్రాథమిక స్థాయి విద్యాభ్యాసం అడ్మిట్ అయ్యే సమయానికి అక్షరాలను నేర్పించి వారిలో విద్యాభ్యాసం పట్ల ఆసక్తి పెరిగేటట్టు చూడాలన్నారు. అంగన్వాడి సహాయకులు నిబద్ధతతో పనిచేస్తూ ఆదర్శవంతమైన అంగన్వాడీ కేంద్రంగా గుర్తింపు తీసుకురావాలన్నారు. అయితే క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్య తలెత్తినట్లయితే సంబంధిత సూపర్వైజర్లకు, ప్రాజెక్టు సిడిపిఓకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత కూడా అంగన్వాడి సహాయకులుకు ఉందన్నారు. తదనంతరం ప్రాజెక్టు పరిధిలో ఒక అంగనవాడి కార్యకర్తకు, 30 మంది సహాయకులకు జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, నాగలాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మురళి(చికెన్ చిన్న) నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఇందులో సత్యవేడు మండలం చెరివి అంగనవాడి కార్యకర్తగా నియమితులైన హరిత, హెల్పలుగా నియమితులైన ఆనందపురం అంగన్వాడి కేంద్రం పద్మ, సీతారాంపేట కుసుమ, సిరణంబూదూరు సుగాసిని, కన్నవరం తేజవతి, జడేరి నాగలక్ష్మి ఉన్నారు. దీంతోపాటు బుచ్చినాయుడు కండ్రిగ సంబంధించి 14 మంది హెల్పలకు, వరదయ్యపాలెం మండలానికి సంబంధించి 11 మంది హెల్పలకు కూడా నియామక పత్రాలను జడ్పిటిసి విజయలక్ష్మి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమ రావు, ఐసిడిఎస్ సీనియర్ అసిస్టెంట్ రాజ్యలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మురళి(చికెన్ చిన్న), టిడిపి క్రష్టర్ ఇంచార్జ్ జడేరిబాబు, టిడిపి ప్రధాన కార్యదర్శి శివయ్య, కోనయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్లు జ్యోతి, యమున పలువురు అంగన్వాడి హెల్పర్లు పాల్గొన్నారు.

యన్ టి ఆర్ భరోసా పెన్షన్లతో ఆర్థిక అండదండ

చంద్రగిరి – ఆంధ్రనాడు, జూన్ 1 : కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో లబ్ధిదారులకు ఆర్థిక అండ దండలు కలుగుతున్నాయని టిడిపి రాష్ట్ర నాయకులు బిరుదాల భాస్కర్ రెడ్డి అన్నారు. చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామ పంచాయతీలో జూన్ నెల 1వ తేదీ సోమవారం "యన్ టిఆర్ భరోసా" సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం గ్రామ పంచాయతీ అధికారులు, సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు బిరుదాల భాస్కర్ రెడ్డి, టిడిపి నాయకులు అందరు కలసి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాలమేరకు టిడిపి నాయకులు పెన్షన్ల దారుల ఇంటి కెళ్ళి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిరుదాల. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం ద్వారా నిరుపేద వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, మరియు ఒంటరి మహిళలకు, పెన్షన్ల దారుల ఇంటి వద్దకు వెళ్ళి"యన్ టి ఆర్ భరోసా" పెన్షన్ పంపిణీ చేసి వారికి అండగా నిలవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీకే సాధ్యమని ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనటం పార్టీ కార్యకర్తగా తమ బా



ధ్యత అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం నిరుపేదలకు, మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని తెలియజేసారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలంతా కూటమివైపే ఉన్నారని పేదల పక్షాన నిలుస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా నిలుస్తున్నారన్నారు. పింఛన్లు అందుకున్న లబ్ధిదారులు అందరూ ఎంతో ఆనందంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఆర్థికంగా ప్రభుత్వం ఎంతో ఇబ్బందుల్లో ఉన్న సామాజిక పింఛన్లను ఈ నెలలో మొదటి రోజే ఇవ్వటం గొప్ప విషయం అని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి వెంకటేశ్వర్లు, యోగానంద రెడ్డి, మోహన్, వినయ్, చత్రపతి, విజయ్, మహేష్, మహిళ పోలీస్, అమల, ఎ యన్ యం, ఓ.కేశవులుశెట్టి, జి. సుబ్రమణ్యం, టిడి పి మాజీ యం పి టి సి ఎస్.సరస్వతి, పి.జయచంద్రా రెడ్డి, ఎస్ వెంకటేష్ నాయుడు, టి. లక్ష్మీనారాయణ, పి.మనోహర్, బాలు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారానికి నూతన బోరు

కుప్పం – ఆంధ్రనాడు, జూన్ 1: కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా నూతన బోరు ఏర్పాటు పనులకు ఆదివారం పూజా కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్‌టీసీ ఉపాధ్యక్షుడు పి.ఎస్. మునిరత్నం, పీఎంకే ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు సూచనలతో కుప్పం మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాసరావు సహకారంతో 11వ క్లస్టర్ పరిధిలో 11వ క్లస్టర్ ఇన్‌చార్జి కే. కన్నన్ ఆధ్వర్యంలో మోడల్ కాలనీలో నూతన బోరు డ్రిల్లింగ్ నిర్వహించారు. ప్రాంత ప్రజలు కొంతకాలంగా తాగునీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సమస్యను సంబంధిత ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి బోరు ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు నాయకులు తెలిపారు. బోరు ఏర్పాటు పూర్తయిన అనంతరం కాలనీలోని కుటుంబాలకు తగినంత తాగునీరు అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మా

ట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే పరిష్కరించడం కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి వార్డు, ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కార్యక్రమంలో తిరుమగళ్, సత్యేంద్ర శేఖర్, అల్లాబకాష్, గనివుల్లా, సోమశేఖర్, శానాజ్, యల్లప్ప, నాగభూషణం, చిట్టిబాబు, మంజునాథ్, టిడిపిపార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

నాగలాపురం – ఆంధ్రనాడు, జూన్ 01: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సత్యవేడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి. శంకర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగలాపురం మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ప్రణీత్ రెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ పార్థిబన్, శ్రీనివాస్ యాదవ్, యేసయ్య, ఏఎంసి చైర్మన్ జాన్సన్, ఐటీడీపీ ప్రెసిడెంట్ నరేంద్ర రెడ్డి, మాజీ వార్డ్ నెంబర్ వెంకటేశం, నాగరాజ్, సుబ్రహ్మణ్యం, పురుషోత్తం, రామ్ రెడ్డి, దేశయ్య, సభ, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించండి

- తంబళ్లపల్లిలో హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు విజయోత్సవ ర్యాలీ

తంబళ్లపల్లి – ఆంధ్రనాడు, ఏప్రిల్ 01: ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు తోడ్పడడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తోడ్పడాలని ఎంఈఓలు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు అన్నారు. సోమవారం తంబళ్లపల్లి హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాసులు, ఎస్ఎంసీ చైర్మన్ సుగవాసి శివకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలసి పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. తమ హై స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులు సాధించిన ఉత్తీర్ణత, సౌకర్యాలు, విద్యా బోధనను వివరిస్తూ ప్రజలకు కరపత్రాలు పంచి పెట్టారు. పిల్లలను హై స్కూల్ లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్య అందుతోందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కదలని విద్యుత్ యంత్రాంగం రైతుల ఆగ్రహం

నాగలాపురం – ఆంధ్రనాడు, జూన్ 01: నాగలాపురం మండలంలో పలు గ్రామాలలో విద్యుత్ స్తంభాలకు విద్యుత్ తీగలు ఉన్నాయో లేదో తెలియదు గాని, పిచ్చి మొక్కల తీగలు మాత్రం విపరీతంగా విద్యుస్తంభాలకు అల్లుకు న్న దృశ్యాలు కనుల పండుగ కనిపిస్తున్నది. ఈ విధంగా విద్యుత్ స్తంభాలకు దర్శనమిస్తుంటే విద్యుత్ శాఖ అధికారులు ఏఈ, ఏడిఈ, ఏ మాత్రం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రతి నెల రైతుల దగ్గర నుండి విద్యుత్ చార్జీలు వసూలు చేస్తున్న, విద్యుత్ స్తంభాలకు అల్లుకుని ఉన్న పిచ్చి తీగలను తొలగించకపోవడం చాలా బాధగా ఉందని రైతులు ఆవేదన చెందారు. ఇప్పటికైనా పుత్తూరు విద్యుత్ శాఖ డీఈ స్పందించి విద్యుత్ అధికారులతో చర్చించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

ఎట్టకేలకు లో-ఓల్టేజీ సమస్యకు పరిష్కారం

శ్రీకాళహస్తి – ఆంధ్రనాడు , జూన్ 01 : శ్రీకాళహస్తి పట్టణ శివారు ప్రాంతమైన బంగారమ్మ కాలనీలో లో-ఓల్టేజీ సమస్యను ఎట్టకేలకు విద్యుత్ శాఖాధికారులు సోమవారం పరిష్కరించారు. విద్యుత్ తీగలు లాగి ట్రాన్స్ ఫార్మర్ కు విద్యుత్ సరఫరా చేశారు. గత రెండేళ్లుగా బంగారమ్మ కాలనీలోని వంద కుటుంబాల వారు లో-ఓల్టేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. విద్యుత్ శాఖాధికారులు రాజకీయ ఒత్తిళ్ల సాకుతో ట్రాన్స్ ఫార్మర్, విద్యుత్ తీగల ఏర్పాటు పనులను మధ్యలోనే ఆపేశారు. దీంతో కాలనీ వాసులు సమస్యను ఇటీవల సీపీఎం శ్రీకాళహస్తి కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. సీపీఎం పోరాటం ద్వారా ఎట్టకేలకు అధికారులు దిగొచ్చి సమస్యను పరిష్కరించారు. దీర్ఘకాలికంగా ఉన్న లో-ఓల్టేజీ సమస్య పరిష్కారం కావడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎస్పీడీసీఎల్ ఏడీ సుధాకర్, ఏఈ బాలాజీ, లైన్ మెన్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

కార్వేటి నగరం – ఆంధ్రనాడు, జూన్ 1 : ఎస్ఆర్ పురం మండలం కొత్తపల్లి పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక టిడిపి నాయకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ విచ్చేసి అర్హులైన వారికి పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం కార్వేటి నగరం మండలానికి చెందిన కొందరికి సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. కే పి అగ్రహారం చెందిన నడిపి మందడి అనారోగ్యంతో మృతి చెందడంతో కుమారుడు రఘుపతికి 51,900 చెక్కును అందజేశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రిపోర్టర్ సాంబశివ ఆచారి కుటుంబ సభ్యులకు సీఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేశారు.మొత్తం 2,54,300 రూపాయలు కార్వేటినగరం మండలం పరిధిలోని నలుగురు కు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చెంగల రాయ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజన్, బీగాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

40 ఏళ్ల సేవలకు ఘన సత్కారం

- ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్ కళావతమ్మ పదవీ విరమణ
- తల్లీబిడ్డల ఆరోగ్య సేవల్లో విశిష్ట సేవలు అందించారంటూ ప్రశంసలు

తిరుపతి కలెక్టరేట్ – ఆంధ్రనాడు, జూన్ 1 : తిరుపతి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-2గా విధులు నిర్వహించి ఇటీవల పదవీ విరమణ పొందిన కోటకొండ కళావతమ్మకు సోమవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రి సెమినార్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రమీలదేవి ముఖ్య అతిథిగా పాల్గొని, కళావతమ్మ 40 సంవత్సరాలకు పైగా వైద్య ఆరోగ్య శాఖలో అందించిన సేవలను ప్రశంసించారు. 1986 లో స్టాఫ్ నర్స్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన కళావతమ్మ చిత్తూరు జిల్లాతో పాటు తిరుపతి ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, రుయా ఆసుపత్రి తదితర వైద్య సంస్థల్లో వివిధ హోదాల్లో సేవలందించారు. తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణలో ఆమె చూపిన అంకితభావం, క్రమశిక్షణ, సేవా తత్వం నర్సింగ్ వృత్తికి ఆదర్శంగా నిలిచాయని పలువురు వైద్యులు పేర్కొన్నారు. సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ రామనారాయణరెడ్డి, రిటైర్డ్ వైద్యాధికారులు డాక్టర్ చంద్రశేఖరన్, డాక్టర్ భారతి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నిర్మలదేవి తదితరులు మాట్లాడుతూ, కళావతమ్మ సేవలను కొనియాడారు. ఆసుపత్రిలో లాప్రోస్కోపీ యూనిట్, హ్యూమన్ మిల్క్ బ్యాంకు అభివృద్ధిలో తన వంతు పాత్ర ఉండటం సంతోషంగా ఉందని కళావతమ్మ తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు, నర్సింగ్, పారామెడికల్, మినిస్టీరియల్ సిబ్బంది, కుటుంబ సభ్యులు ఆమెను శాలువా, పూలమాలలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

పిల్లల అభివృద్ధి లోపాల గుర్తింపులో ఏఐ సేవలు

- నేటి నుంచి రెండు రోజులపాటు కలెక్టరేట్‌లో కార్యక్రమం
- సీడీపీఓలు, సూపర్‌వైజర్లకు ఆధునిక సాంకేతికతపై అవగాహన

తిరుపతి కలెక్టరేట్ – ఆంధ్రనాడు, జూన్ 1 : మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 0-6 సంవత్సరాల పిల్లల ఎర్లీ చైల్డ్‌హుడ్ డెవలప్‌మెంట్ (ఈసీడీ) అంచనాకు ఉపయోగించే ఏఐ ఆధారిత స్క్రీనింగ్ విధానంపై జిల్లా స్థాయి రెండు రోజుల శిక్షణా కార్యక్రమం మంగళవారం ప్రారంభం కానుందని జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పిడి వసంత బాయి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమనికి రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని, తొలి రోజు ఏడు ప్రాజెక్టులకు, రెండో రోజు ఐదు ప్రాజెక్టులకు చెందిన సీడీపీఓలు, సూపర్‌వైజర్లకు శిక్షణ అందించనున్నట్లు, పిల్లల శారీరక, మానసిక అభివృద్ధిలో లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించి సత్వర చర్యలు తీసుకునేందుకు ఈ ఏఐ సాంకేతికత దోహదపడుతుందని తెలిపారు. సంబంధిత అధికారులు అందరూ శిక్షణలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వసంతా బాయి ఆ ప్రకటనలో కోరారు.

జెఈఈ - అడ్వాన్స్డ్ 2026 ఫలితాలలో తిరుపతి నారాయణ ప్రభంజనం

తిరుపతి, జూన్1, (ఆంధ్రనాడు): ఐ ఐ టీ రూర్కీ నిన్న విడుదల చేసిన జేఈఈ అడ్వాన్సుడ్ – 2026 ఫలితాల్లో స్థానిక నారాయణ విద్యార్థులు మరోసారి అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా డీజీఎం కొండలరావు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. స్థానిక ఎం.ఆర్. పల్లి నారాయణ ఐఐటీ అకాడమీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తమ విద్యార్థి వెల్దుర్తి హర్షిత్ 360కి 308 మార్కులు సాధించి, ఓపెన్ కేటగిరీలో 15 వ ర్యాంక్ తో ఆంధ్రప్రదేశ్ లో చదివిన విద్యార్థులలో టాపర్ గా నిలవడం గర్వకారణమని తెలిపారు. అదేవిధంగా అన్వి వసంతు 198, నరేంద్రబాబుగారి మహిత్ 238, గొర్లె ప్రవీణ్ 296, మద్దిపట్ల చక్ర శ్రీకర్ 917 ర్యాంకులు ఓపెన్ కేటగిరీ లోనే సాధించినట్లు పేర్కొన్నారు. తమ విద్యార్థులు మొదటి 20 లోపు ఒకటి, మూడు వందల లోపు 4, వెయ్యి లోపు ఐదు, ఐదు వేల లోపు తొమ్మిది, పదివేల లోపు ఇరవై ఒక్క ర్యాంకులు ఒక్క ఓపెన్ కేటగిరీలో సాధించడం విశేషమని, మొత్తం మీద దాదాపు వందమందికి పైగా విద్యార్థులు ఐఐటి, ఎన్ ఐ టి మరియు ఐఐఐటిలలో సీట్లు సాధించ బోతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు మరియు అధ్యాపకులను కోర్ డీన్ ఎ. శ్రీనివాసరావు, అధ్యాపకులు ఫణీంద్ర చౌదరి, విజయ్ కుమార్, వెంకట్ కిరణ్, చిట్టి బాబు, దుర్గా ప్రసాద్, డీన్లు వేణుగోపాల్ రావు, చక్రవర్తి, సురేష్, ఏజీఎం గోపీచంద్ మరియు ప్రిన్సిపాల్ సుధాకర్ అభినందించారు.

శ్రీ పరశురామేశ్వర స్వామి సేవలో శాసనసభ స్పీకర్

- పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ కమిటీ



శ్రీకాళహస్తి – ఆంధ్రనాడు, జూన్ 02 : భారతదేశంలోనే మొదటి శివాలయంగా గుర్తింపు పొందిన ఏర్పేడు మండలం గుడిమల్లంలోని శ్రీ పరుశురామేశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సందర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి వేద పండితులు మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికి, స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. అలాగే ఆలయ చరిత్రను వివరిస్తూ ఆలయ చరిత్రను తెలిపే పుస్తకాన్ని అయ్యన్నపాత్రుడుకు ఆలయ కమిటీ బహుకరించారు. స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలతో పాటు వేద పండితుల ఆశీర్వచనం అందించారు. ఆయనతోపాటు ఆయన కుమారుడు చింతకాయల విజయ్ కుమార్ ఈవో మునిశేఖర్ ఆలయ కమిటీ సభ్యులు పల్లం రాజకుమార్ నాయుడు, వేద పండితులు వంశీకృష్ణ శర్మ తదితరులు ఉన్నారు.

ఎల్ నిన్యో నేపథ్యంలో

- ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ పుస్తకం విడుదల

తిరుపతి కలెక్టరేట్ – ఆంధ్రనాడు, జూన్ 1 : ఎల్ నిన్యో పరిస్థితుల నేపథ్యంలో రైతులకు మార్గదర్శకంగా ఉపయోగపడే ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ పుస్తకం (2026–27)ను జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించడంలో ప్రకృతి వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా పంటల సాగులో స్థిరత్వాన్ని సాధించడంతో పాటు వ్యయాలను తగ్గించుకోవచ్చని సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు విధానాలను అనుసరించేందుకు ఈ కార్యాచరణ పుస్తకం రైతులకు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తృతంగా ప్రోత్సహించి రైతుల ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

వాయు కాలుష్య నియంత్రణకు

- ఉత్తమ ప్రత్యామ్నాయం ఇ-సైకిళ్లు..

- కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి కలెక్టరేట్ –ఆంధ్రనాడు, జూన్ 1 : పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ఇ–సైకిళ్ల వినియోగాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవితో కలిసి పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇ–సైకిల్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పెరుగుతున్న వాహనాల వినియోగంతో వాయు కాలుష్యం అధికమవుతోందని, ఇ–సైకిళ్ల వినియోగం ద్వారా కార్బన్ ఉద్గారాలను తగ్గించడంతో పాటు ఇంధన వ్యయాన్ని ఆదా చేయవచ్చని తెలిపారు. పర్యావరణ హిత రవాణా వ్యవస్థలను ప్రోత్సహించడం ద్వారా భావితరాలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించవచ్చన్నారు. యువత, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ఇ–సైకిళ్ల వినియోగంలో ముందుండాలని సూచించిన కలెక్టర్, గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించేందుకు పంచాయతీ రాజ్ శాఖ పలు కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఇ–సైకిల్‌ను వినియోగిస్తున్న శాఖ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్‌కు 315 అర్జీలు..

- సత్వర పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు

- అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారాలు చూపాలి

- అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరిక

తిరుపతి కలెక్టరేట్ – ఆంధ్రనాడు, జూన్ 1 : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 315 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్జీదారుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించి అర్జీదారులు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పీజీఆర్ఎస్ అర్జీలపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల సౌకర్యార్థం కార్యక్రమ ప్రాంగణంలో కూర్చునే ఏర్పాట్లు, తాగునీరు, వైద్య శిబిరం, తదితర మౌలిక సదుపాయాలు కల్పించారు. జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శివశంకర్ నాయక్, భరత్ నాయక్, రోజ్‌మాండ్ తదితరులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. శాఖల వారీగా అత్యధికంగా రెవెన్యూ శాఖకు 187 అర్జీలు అందగా, హోంశాఖకు 25, పంచాయతీరాజ్ శాఖకు 18, సర్వ్‌కు 15, ఎస్ఎస్ఎల్ఆర్‌కు 12, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్‌కు 10 అర్జీలు వచ్చాయి. మొత్తం 315 అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.



దేశంలోని పరిశుభ్ర నగరాలలో తిరుపతిని మొదటి స్థానంలో నిలపాలిః కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే ఆరణి

తిరుపతి – ఆంధ్రనాడు జూన్ 1: ఒక రాష్ట్రం ఒక పరిశుభ్రత లక్ష్యంగా ఆపరేషన్ క్లీన్ స్వీప్ ను ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. పరిశుభ్ర నగరాల్లో తిరుపతిని దేశంలో మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. 22వ డివిజన్ పరిధిలోని ఎల్ ఎస్ నగర్ స్టామ్మ్ వాటర్ డ్రెయిన్‌ను ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కలెక్టర్ వెంకటేశ్వర్, కార్పోరేషన్ కమిషనర్ శారదా దేవి, క్లీన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ ఛైర్ పర్సన్ సుగుణమ్మ,టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, బిజేపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, కాలనీవాసులు కలిసి శుభ్రపరిచారు. అనంతరం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ఇంటితో పాటు పరిసరాలను ప్రజలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్టామ్ వాటర్ కాలువలు, ప్రధాన మురుగునీటి కాలువల్లో ప్రజలు వ్యర్థాలు వేయకుండా ఉండాలని ఆయన కోరారు. చెత్తను విడగొట్టి మున్సిపల్ సిబ్బందికి అందించి పరిశుభ్రతలో భాగస్వాములు కావాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 20వ తేది వరకు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమం విజయవంతానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో రాష్ట్రంలోని ప్రధాన నగరాలన్నీ అవార్డులు సాధించేలా చర్యలు తీసుకున్నారని ఆయన చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని కార్పోరేషన్లు, మున్సిపాల్టీలు, పంచాయతీల్లో ఆపరేషన్ క్లీన్ స్వీప్ నిర్వహిస్తున్నారని కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. ఒక్కో వారం ఒక్కో థీమ్ తో ఆపరేషన్ క్లీన్ స్వీప్ జరుగుతు న్నదని ఆయన చెప్పారు. తిరుపతిలో 25 కిలోమీటర్ల స్టామ్ వాటర్ డ్రెయిన్ లు, 65 కిలో మీటర్ల మేర ప్రధాన మురగునీటి కాలువలు ఉన్నాయని ఆయన చెప్పారు. కాలువల్లో చెత్త పేరుకుపోవడం వల్ల వర్షాకా లంలో నీరు నిలిచి డెంగ్యూ, మలేరియా, చికిన్ గు న్యూవంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆయన తెలిపారు. పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వా ములు కావాలని ఆయన కోరారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి ఇచ్చి సహకరించాలని ఆయన సూచించారు. లెగసి డంప్ లు లేకుండా చేయగలిగామని ఆయన చెబుతూ మరోసారి లెగసీ డంపులకు అవకాశం ఇవ్వరాదని ఆయన కోరారు. స్వచ్ఛ సర్వేక్షన్ పోటీలో తిరుపతిని విజేతగా నిలిచేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. దేశంలో తిరుపతిని ఆదర్శ నగ రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ శ్యామ్ సుందర్, ఈఈలు తులసీ కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

తిరుపతిలో అకడమిక్ ఓవర్సీస్ బ్రాంచ్ ప్రారంభం

తిరుపతి, జూన్ 1, (ఆంధ్రనాడు): తిరుపతి నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన అకాడమీక్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్రాంచ్‌ను ఎంఎల్ఏ అరణి శ్రీనివాసులు, మాజీ ఎంఎల్ఏ సుగుణమ్మ సోమవారం ప్రారంభించారు. స్థానిక హరే రామ హరే కృష్ణ రోడ్డులోని మాధురి రెమెడీ హాస్పటల్ పక్కన ఏర్పాటుచేసిన నూతన బ్రాంచ్ వద్ద వారు విలేకర్లతో మాట్లాడుతూ విదేశీ విద్య కలలను విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం అందిస్తూ, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విదేశీ విద్య అనేది కేవలం ఉన్నత విద్య మాత్రమే కాదు, ప్రపంచ స్థాయి అవకాశాలకు ద్వారం కూడా. అలాంటి

అవకాశాలను విద్యార్థులకు చేరువ చేయడానికి అకాడమిక్ సర్వీసెస్ చేస్తాన్న సేవలు అభినందనీయమన్నారు. విద్యా కేంద్రంగా ఎదుగుతున్న తిరుపతిలో ఇలాంటి సంస్థ బ్రాంచ్ ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. ఇప్పటికే హైదరాబాదు సికింద్రాబాద్ వంటి మహా నగరాలకే పరిమితమైన ఈ సంస్థ తిరుపతిలో కూడా నూతన బ్రాంచ్‌ను ఏర్పాటు చేసిందని, విదేశీ విద్య కోసం ఎదురు చూస్తున్న విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిర్వాహకులు అన్నే సుదీర్, లక్ష్మీ తులసి మాట్లాడుతూ విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు అందుకు అవసరమైన వీసాలు పాస్పోర్టు యూనివర్సిటీ సీట్లు అందించడమే కాకుండా, తమ సంస్థ ఆధ్వర్యంలో ఆయా ప్రదేశాలలో వారికి ఒక పరిచయిస్తున్ని కూడా అందుబాటులో ఉంచుతామని తెలిపారు. విద్యార్థులకు విదేశీ విధులు అందించేందుకు తమ సంస్థ అన్ని విధాన సహకరిస్తుందని దీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హేమంత్, బాలిశెట్టి కిషోర్ పాల్గొన్నారు.

ఐఐటి జేఈఈ అడ్వాన్స్ - 2026 ఫలితాలలో శ్రీచైతన్య విజయకేతనం

తిరుపతి, జూన్ 1 (ఆంధ్రనాడు): ప్రతిష్టాత్మక జేఈఈ అడ్వాన్స్డ్ 2026 ఫలితాలలో శ్రీ చైతన్య తిరుపతి జోన్ విద్యార్థులు వివిధ కేటగిరిలలో జాతీయస్థాయిలో ర్యాంకులు కైవసం చేసుకున్నారు. టీవీఎస్ శర్మ – ఆల్ ఇండియా ఓపెన్ ఈడబ్ల్యూఎస్ లో 20 వ ర్యాంకు, పివీ లోహిత్ కుమార్–ఎస్సీ విభాగంలో 74, కె తేజశ్రీ 239, కే జే ఫణి కుమార్ 316, వి శర్వాణి 711, టి రిషిక 875, ఎం పునీత్ కుమార్ 926, షేక్ వజహాద్ 1186, సి గోఎక 1727, వంటి అత్యుత్తమ జాతీయ ర్యాంకులతో పాటు కోచింగ్ తీసుకున్న విద్యార్థులలో 10,000 లోపు 24 మందితో పాటుగా అన్ని విభాగాలు కలిపి 51 మంది ప్రతిష్టాత్మక ఐఐటి లలో సీట్లు పొందగలిగే ర్యాంకులు సాదించారు. ఇంతటి అద్భుత ఫలితాల సాధనకు ఉత్తమ అధ్యపక బృందముతో పాటు పటిష్ట విద్యాప్రణాళికలు, పూర్తిస్థాయి ఐ.ఐ.టి స్టడీమెటీరియల్స్ కారణం అని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అనిప్రాయపడ్డారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు సుష్మశ్రీ, నాగేంద్రలు అభినందించారు. ఈ కార్యక్రమములో తిరుపతి శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్యనిర్వాహకులు ఎ.జి.యం. బి. వి. ప్రసాద్, అలాగే డీన్లు కె.యల్.జి. ప్రసాద్, రామమోహన రావు, మురళి రావు మరియు శ్రీనివాసులు తోపాటు ప్రిన్సిపాల్స్ పాల్గొని ర్యాంకర్లను అభినందించారు.

పలమనేరు గంగ జాతర ఆదాయ, ఖర్చుల వివరాల వెల్లడి

పలమనేరు, ఆంధ్రనాడు, జూన్ 01 : ఇటీవల మే నెల 14, 15, 16వ తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహించిన పలమనేరు శ్రీ శ్రీ శ్రీ తిరుపతి గంగమ్మ జాతర ఆదాయ, ఖర్చుల వివరాలను ఆలయ కమిటీ అధికారికంగా విడుదల చేసింది. ఆలయ కమిటీ ఛైర్మన్ శ్రీధర్, ఆలయ ఈవో రమణ సంయుక్తంగా ఈ వివరాలను వెల్లడించారు. ఈ జాతరలో వివిధ రూపాల్లో ఆలయానికి ఆదాయం సమకూరినట్లు వారు తెలిపారు. గంగమ్మ గుడి అంగళ్ల రూముల బాడుగలు, హుండీ కానుకలు, అంగళ్ల వేలం, చీరల వేలం పాటలు మరియు భక్తులు అందించిన విరాళాల ద్వారా మొత్తం ఆదాయం రూ. 28,14,606 వచ్చినట్లు పేర్కొన్నారు. అదే విధంగా, మూడు రోజుల పాటు జాతరను అత్యంత ప్రతిష్టాత్మకంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించడం కోసం మొత్తం ఖర్చులు రూ. 28,14,319 ఖర్చు చేసినట్లు ఆలయ అధికారులు స్పష్టం చేశారు. జాతరను అత్యంత పారదర్శకంగా, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లేడు అరుణ్ కుమార్, పాలకమండలి సభ్యులు విజయ్ శేఖర్, రాజేష్, మురళీ, లోకేష్, ఆనంద తీర్థ, చిన్ని, ఆదేప్ప మరియు ఎండోమెంట్ సిబ్బంది భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ప్రసాద వితరణ

పలమనేరు, ఆంధ్రనాడు, జూన్ 01: స్థానిక శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. దాత బాబు కుటుంబ సభ్యుల సౌజన్యంతో స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చిన వందలాది మంది భక్తులకు దాతల సహకారంతో ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ప్రసాద వితరణ ధాతను ఆలయ చైర్మన్ మురళీకృష్ణ, వైస్ చైర్మన్ మంజునాథ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లేడు అరుణ్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులు ఎంటిఆర్ ప్రసాద్, బాబు, వీరప్పతో పాటు కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఘంటసాలకు నివాళి

తిరుపతి, ఆంధ్రనాడు, జూన్ 1: తమ అభిమాన గాయకున్ని స్మరించు కుంటూ ఆయన అభిమానులు ప్రతి నెల ఒకటవ తారీఖున ఆయన విగ్రహానికి మంచినీటితో శుద్ధి చేసి పుష్పాంజలతో నివాళి అర్పిస్తున్నారు. తిరుపతిలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ ఆధ్వర్యంలో ఘంటసాల అభిమానులు ఆయన స్మరించుకుంటూ స్థానిక వివి మహల్ రోడ్ లోని రాయలసీమ రంగస్థలి సభ్యులు ఆధ్వర్యంలో ఘంటసాల విగ్రహానికి పూజలు నిర్వహించారు. అనంతరం ఘంటసాల అభిమాని వెంకట్రావు ని ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన గానామృతంతో తెలుగు ప్రజలను ఉర్రూతలూగించిన ఘంటసాల ను స్మరించుకోవడం ప్రతి తెలుగు వారి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ సభ్యులు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, లోక ప్రభాకర్ నాయుడు, చిత్రపు హనుమంత రావు, ఘంటసాల అభిమానులు కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, పోలే జనార్దన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, టీచర్ తిరుమలయ్య, గోవిందు, పురోహితుడు సురేష్ స్వామి, తులసిరామ్ నాయుడు, రామకృష్ణ మొదలియార్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి జిల్లాలో ఐపేస్ మే 2026 సిద్ధాంత పరీక్షలు - హాజరు నివేదిక

తిరుపతి, జూన్ 1, (ఆంధ్రనాడు): బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఐపేస్ మే 2026 సిద్ధాంత పరీక్షలకు తిరుపతి జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం సంతృప్తికరంగా ఉంది. ప్రాంతీయ ఇన్స్పెక్షన్ అధికారి కార్యాలయం విడుదల చేసిన నివేదిక ప్రకారం, జూన్ 1, 2026 ఫారెనూన్ సెషన్‌కు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సాధారణ కోర్సులో జిల్లా వ్యాప్తంగా 52 పరీక్షా కేంద్రాల్లో 1,310 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించగా, 1,155 మంది హాజరయ్యారు. 155 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. దీంతో హాజరు శాతం 88.2గా నమోదైంది. అదేవిధంగా జనరల్ బ్రిడ్జి కోర్సులో 1 కేంద్రంలో 3 మందికి సీట్లు కేటాయించగా, ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తంగా తిరుపతి జిల్లాలో 1,313 మందికి సీట్లు కేటాయించగా, 1,155 మంది పరీక్షకు హాజరై, 158 మంది గైర్హాజరైనట్లు అధికారిక నివేదిక తెలిపింది.

చిత్తూరు రైల్వే స్టేషన్ ను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతాం...

- ఈస్ట్ కోస్టల్ పరిధిలోకి చిత్తూరు రైల్వే స్టేషన్ రావడం హర్షణీయం
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
- ప్రధాని మోడీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు

చిత్తూరు, జూన్ 1, ఆంధ్రనాడు: జిల్లా కేంద్రంలోని చిత్తూరు రైల్వే స్టేషన్ను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతామని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు. పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా ఈస్ట్ కోస్టల్ పరిధిలోకి చిత్తూరు రైల్వే స్టేషన్ రావడం హర్షణీయమన్నారు. ఇందుకు సహకరించిన దేశ ప్రధాని మోదీ, కేంద్ర రైల్వే శాఖ మంత్రులకు ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆంధ్రుల దశాబ్దాల కలకు సాకారం అయిన నేపథ్యంలో సోమవారం నుంచి విశాఖ కేంద్రంగా 18వ రైల్వే జోన్ ఆవిర్భావించింది. ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు చిత్తూరు రైల్వే స్టేషన్ను సందర్శించారు. రైల్వే స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఇందుకోసం అహర్నిశలు శ్రమించిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి లోకేష్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల చిరకాల కల విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ సాకారం అయ్యిందన్నారు. 2019 ఎన్నికలకు ముందే కేంద్ర ప్రభుత్వం రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రకటన చేసినా, గత వైసీపీ ప్రభుత్వం గాలికి వదిలేసిందనీ,. భూములు అప్పగించాలని కేంద్రం ఎన్ని సార్లు కోరినా పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఏపీ సీఎం చంద్రబాబు చొరవతో విభజన హామీలను నెరవేర్చే దిశగా ముందుకు సాగడం, కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ తరపున విశాఖ రైల్వే జోనల్ కోసం తన వంతు కృషి చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావును రైల్వే అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. అలాగే తిరుపతిని బాలాజీ రైల్వే డివిజన్ గా ఏర్పాటు చేసేందుకు సహకరించాలని కోరుతూ, తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి సభ్యులు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావుకు వినతి పత్రం సమర్పించారు. అదేవిధంగా రైల్వే కూలీలు, రైల్వే సంఘాల నాయకులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చిత్తూరు ఎంపీకి వినతులు సమర్పించారు. దీనికి సానుకూలంగా స్పందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపుతానని తెలియజేశారు.

త్వరలో అర్హులందరికీ ఎన్టీఆర్ భరోసా కొత్త పింఛన్లు

- 2వ వార్డులో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

చిత్తూరు, జూన్1, ఆంధ్రనాడు: అర్హులైన వారందరికీ ఎన్టీఆర్ భరోసా కొత్త పింఛన్లు మంజూరుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోందని, త్వరలోనే మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. సోమవారం చిత్తూరు నగరపాలక పరిధిలో 2వ వార్డు మురకంబట్టులో పిళ్లయార్ గుడి వద్ద నుంచి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. సందర్భంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛను సొమ్ములు అందించారు. ఎస్. మనోహర్ లబ్ధిదారుడు ఇంటికి వెళ్లి రూ. 6 వేలు పింఛను సొమ్ములు అందించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలువురు వృద్ధులు, వికలాంగుల ఇంటి వద్దకే వెళ్లి పింఛను సొమ్ములు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నట్లు చెప్పారు. స్పాంజ్ కేటగిరీ కింద ప్రతినెల కొత్త వారికి పెన్షన్లు మంజూరు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, సహాయ కమిషనర్ అవినేని ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, రాజేష్ కుమార్ రెడ్డి, సురేంద్ర కుమార్, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా "అంగన్వాడీ పిలుస్తోంది" కార్యక్రమం

పలమనేరు, ఆంధ్రనాడు, జూన్ 01 : మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఇమాసిస్ అంగన్వాడీ కేంద్రంలో "అంగన్వాడీ పిలుస్తోంది" కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, మరియు ప్రీ-స్కూల్ విద్య ప్రాముఖ్యతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీడీపీఓ ఉమారాణి మాట్లాడుతూ... ప్రతి చిన్నారి అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా, విద్యావంతులుగా ఎదగాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, గర్భిణులకు, బాలింతలకు చేసే ఆరోగ్య పరీక్షలు, మరియు చిన్నపిల్లల విద్యా కార్యక్రమాల గురించి ఆమె తల్లిదండ్రులకు సమగ్రంగా వివరించారు. అనంతరం సూపర్వైజర్ మాధవి లత మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల నమోదును పెంచడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు అందుతున్న సేవలను ప్రతి కుటుంబం తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. జూన్ 01 నుంచి జూన్ 20వ తేదీ వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఈ "అంగన్వాడీ పిలుస్తోంది" కార్యక్రమం నిరంతరాయంగా నిర్వహించబడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అంగన్వాడీ టీచర్లు, ఆయా సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

అడవి ప్రాంత ప్రజలకు కంటి మీద కునుకులేకుండా చేస్తున్న ఏనుగులు

- ఆహారం కొరకే పంట పొలాల పై దాడులు

రామకుప్పం, ఆంధ్రనాడు, జూన్ 1: రామకుప్పం మండలం అటవీ ప్రాంతాలలో పంట పొలాలపై ఏనుగులు గుంపు ప్రతిరోజు దాడులు చేసి పంటలను నష్టం చేస్తున్నది ఏనుగుల నివారణ కోసం ప్రభుత్వం అడవిలో పెద్ద కందకాలు తవ్వినది కొన్నిచోట్ల విద్యుత్ కంచ కూడా ఏర్పాటు చేశారు సోలార్ క0చను కొందరు ఉన్న ప్రాణుల వేటగాళ్లు ధ్వంసం చేశారు అని సమాచారం దీని వల్ల కూడా ఏనుగులు తరచూ అడవి పరిసర గ్రామాలపై పడుచున్నది గతంలో ఏనుగులకు ఆహారం కొరకు అటవీ శాఖ ద్వారా అడవిలోనే పలు రకాల పంటలు పండించేందుకు ప్రతిపాదనలు తయారు చేశారు కానీ ఆ విషయం మూలన పడింది ఏనుగులకు ఆహారం నీరు, లభించనందుని పంట పొలాలపై పడుచున్నది ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు అడవిలో ఏనుగులకు ఆహారం కొరకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉన్నది ఏనుగులు అడవి నుంచి రాకుండా ఉండేందుకు అటవీ శాఖఅధికారులు ప్రతిరోజు ప్రయత్నాలు చేస్తున్నారు గ్రామాలలో ఏనుగులు వచ్చినప్పుడు డప్పుల ద్వారా శబ్దం చేయాలని దండోరా కూడా వేయడం జరిగిన ది ఏనుగు7ల వల్ల ప్రజలు ప్రతిరోజు ఇబ్బందులు పడుతున్నారు ఇటీవల అటవీ పరిసర గ్రామాలను కే పి ఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు పరిశీలన చేసి ఏనుగుల నివారణ కోసం పలు ప్రతిపాదనను అడివిశాఖ అధికారులకు తెలిపి ప్రభుత్వానికి పంపేందుకు చర్యలు తీసుకున్నట్టు తెలిసింది

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో అశ్వమేధ విజయకేతనం

తిరుపతి, జూన్ 1, (ఆంధ్రనాడు) : జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాలలో జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో విజయకేతనం ఎగరవేశారని ఆ కళాశాల డైరెక్టర్లు అబ్దుల్ ఇస్రాత్, టిఎమ్.గోవర్ధన్ తెలిపారు. స్థానిక ఎమ్మార్వో పల్లి సర్కిల్లోని అశ్వమేధ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ తమ సంస్థ నుండి 12 మంది విద్యార్థులు 5 మంది ఐఐటి ర్యాంకులు సాధించారన్నారు. వివిధ కేటగిరీలో కే సంధ్య 1385వ ర్యాంకు, పి.భావన 1950వ ర్యాంకు, జి. హాసిని 2322వ ర్యాంకు, ఆర్. ఉషశ్రీ 7627వ ర్యాంకు, డి. అఖిల్ 6447వ ర్యాంకు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుమతి, ఏజీఎం మోహన్ బాబు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వం దృష్టి సారించాలి

- విశ్రాంతి ఉద్యోగ సంఘ అధ్యక్షుడు చెంగారెడ్డి

పుంగనూరు, ఆంధ్రనాడు, జూన్ 1: పుంగనూరు పట్టణంలోని తాటిమాకులపాల్యం రోడ్డులో గల విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల భవనం ఎదుట సోమవారం విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగు ల సంఘం ఆధ్వర్యంలో ని రసన కార్యక్రమం నిర్వ హించారు. విశ్రాంత ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఆ శాఖ పుంగనూరు అధ్యక్షుడు చెంగారెడ్డి కోరారు. ఈ సందర్భంగా చెంగారెడ్డి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న పెన్షనర్లకు 15 శాతం అదనపు పెన్షన్ మంజూరు చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ఉద్యోగుల ఆరోగ్య సేవల పథకం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని చెంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పెన్షనర్లు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యం

తిరుపతి విద్య,వైద్యం జూన్1(ఆంధ్రనాడు) విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యమని సాయి సుధా ప్లే స్కూల్ ఏపీ క్యాంపస్ ను సోమవారం స్కూల్ ఎండి డాక్టర్ రేఖ రాళ్లపల్లి యు.ఎస్. ఏ, గుడివాడ వెంకట రామానాయుడు, అధ్యక్షులు రామ్ సాఫ్ట్వేర్ సిస్టం ఐఎన్.సి. యూఎస్ఏ, డాక్టర్ వైష్ణవి రాళ్లపల్లి ఎండి యు.ఎస్.ఏ, డాక్టర్ బద్దెల సుకుమార్, డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి, మాస్టర్ అభిషేక్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంతో సాయి సుధా ప్లే స్కూల్ ఏసీ క్యాంపస్ ను ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అభ్యసించడం ఎంతో అవసర న్నారు. గ్రామీణ ప్రాంతంలో కూడా నగరాలకు ఏమాత్రం తీసుకొని విద్యా ప్రమాణాలు అందుబాటులోకి రావడం చాలా అభినందనీయమని పేర్కొన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులని పోటీ ప్రపంచానికి తగినట్లుగా విద్యా ప్రమాణాలు అందించేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని లక్ష్యంతో యుద్ధ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు కేవలం పరీక్షల్లో ఉత్తీర్ణులుగా కాకుండా సమాజానికి ఉపయోగపడే బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం అన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం తో కూడిన విద్య సృజనాత్మక కు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అలాగే సాయి సుధా ప్లే స్కూల్ ఏసీ క్యాంపస్ నందు విశిష్ట గుర్తింపు పొందాయని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసే విధంగా ప్రత్యేక బోధన కార్యక్రమాలు గ్రేటర్ సాంస్కృతిక కార్యక్రమాలు తోపాటు వ్యక్తిత్వ వికాస శిక్షణలను అందించడమే లక్ష్యమని తెలిపారు. తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా అత్యుత్తమ విద్యా వాతాన్ని కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్లే స్కూల్ ఇన్చార్జి భార్గవి, రేవతి మాట్లాడుతూ విద్యార్థుల మేధో వికాసం పై కూడా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనుభవిగ్గులైన ఉపాధ్యాయులతో పాటు ఆధునిక తరగతి గదులు స్మార్ట్ లెర్నింగ్ సదుపాయాలు క్రీడా వసతులు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయన్నారు. రానున్న రోజుల్లో ప్రాంతీయ విద్య అభివృద్ధికి ఒక కేంద్రంగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటకృష్ణ, పుష్ప, భార్గవి, ఆసిఫా, శకుంతల, శారద, సుజాత, మహేశ్వరి, ధనలక్ష్మి దాక్షాయని, కిరణ్, మున్వర్ భాష, వెంకట ముని, విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

తిరుచానూరు –ఆంధ్రనాడు, జూన్ 1: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయం వద్ద వారికి ఆలయ డిప్యూటీ ఈవో హరేంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, సూపరింటెండెంట్లు సురేష్, మునిచంగల్రాయులు, రమేష్, ఇన్స్పెక్టర్లు ప్రసాద్, చలపతి,ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న స్పీకర్ కి ఆలయ అధికారులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మలేరియా మాసోత్సవాలు

పుంగనూరు – ఆంధ్రనాడు, జూన్1: పుంగనూరు పట్టణ పరిధిలో గల మేలుపట్ల లో మలేరియా మాసోస్తవాలు మరియు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది కరపత్రాలను ఆవిష్కరించి ప్రజలకు పంపిణీ చేశారు. మలేరియా వ్యాధి నివారణకు దోమలు పెరగకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిల్వనీరు ఉండకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. దోమల కాటుకు గురికాకుండా దోమతెరలు రిపెలెంట్లు వినియోగించాలని అవగాహన కల్పించారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించి మలేరియా నిర్మూలనకు సహకరించాలని వైద్య సిబ్బంది కోరారు.

కౌండిన్య వంక పూడికతీతలో అవకతవకలు

– బిజెపి నాయకులు అయూబ్ ఖాన్, నరసింహులు ఆరోపణ

పుంగనూరు – ఆంధ్రనాడు, జూన్1: పుంగనూరు పట్టణంలోని కౌండిన్య వంకలో జరుగుతున్న పూడికతీత పనుల్లో అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని బీజేపీ నాయకులు అయ్యూబ్ ఖాన్, నరసింహులు ఆరోపించారు. వంక నుంచి తీసిన మట్టిని ఇతర ప్రాంతాలకు తరలించకుండా సమీపంలోనే కుప్పలుగా వేయడంతో వర్షాలకు అది తిరిగి వంకలోకే చేరుతోందని వారు తెలిపారు. ఇప్పటికే పలుమార్లు ఇదే పరిస్థితి పునరావృతమవుతుండటంతో ప్రభుత్వ నిధులు వృథా అవుతున్నాయని వారు విమర్శించారు. ఈ వ్యవహారంపై మున్సిపల్ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే తీసిన మట్టిని వంకకు దూరంగా తరలించేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు.

పందివాని పెంట రోడ్డుకు మహర్దశ

కురబలకోట – ఆంధ్రనాడు, జూన్ 01: కురబలకోట మండలం పిచ్చల వాండ్లపల్లి గ్రామం పందివాని పెంట గ్రామ రోడ్డుకు మహార్దశ. సోమవారం సిసి రోడ్డు నిర్మాణానికి ఎంపీడీవో గంగయ్య, కూటమి నాయకులు నాయకులు భూమి పూజ చేశారు.ఈ గ్రామానికి రోడ్డు సౌకర్యం సక్రమంగా లేనందున కూటమి ప్రభుత్వ నాయకులు. జోక్యం చేసుకుని ఉన్నతాధికారులతో చర్చించిఈరోజు రోడ్డు అభివృద్ధికి ఎండిఎఫ్ గ్రాంట్ కింద రూ 1. 50 కోటి మంజూరు చేయించారు. పందివానిపేట గ్రామం నుంచి కోసువారిపల్లి రోడ్డు వరకు సిసి రోడ్డు వేసేందుకు ఈ నిధులు మంజూరైనట్లు ఎంపీడీవో గంగయ్య తెలిపారు. పి ఆర్ ఇంజనీర్ విజయ మోహన్., గ్రామపంచాయతీ కార్యదర్శి రమణ, వై జి రమణ, సురేంద్ర. రాజారెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణకు ప్రజల సహకారం అవసరం

– పుంగనూరు తహశీల్దార్ రాము

పుంగనూరు –ఆంధ్రనాడు, జూన్ 1: పుంగనూరు నియోజవర్గంలో నిర్వహించ నున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్ కార్యక్రమంపై ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎంఆర్వో రాము తెలిపారు. సోమవారం ఎమ్మార్వో రాము మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ ప్రారంభం కానున్నట్లు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ లెవల్ అధికారులు బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి నమోదు, మార్పులు చేర్పులు తొలగింపులకు సంబంధించిన వివరాలను సేకరిస్తారని చెప్పారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాలతో ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా ఖచ్చితంగా రూపొందించడమే ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఆయన వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రజలు బీఎల్ఓలకు సహకరించి సరైన సమాచారాన్ని అందించాలని ఆయన కోరారు. ఎలాంటి అపోహలు అనుమానాలకు తావివ్వకుండా ఎన్నికల శాఖ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు భాగస్వాములు కావాలని తాసిల్దార్ రాము కోరారు

ప్రభుత్వ భూమి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

– ఎన్ఆర్ అశోక్ డిమాండ్

పుంగనూరు –ఆంధ్రనాడు, జూన్ 1: పుంగనూరు మండలం అగ్రహారం సమీపంలోని సర్వే నంబర్ 291లో ప్రభుత్వానికి చెందిన విలువైన భూమిని కొందరు ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి టమాటా పంట సాగు చేస్తున్నారని రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యక్షుడు ఎన్ఆర్ అశోక్ ఆరోపించారు. సోమవారం ఎమ్మార్వో కార్యాలయం ముందు ఎన్ఆర్ అశోక్ మాట్లాడుతూ ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకుని నిరుపేద దళిత కుటుంబాలకు కేటాయించాలని ఆయన కోరారు. బాల గురవయ్యగారిపల్లెలోని ఇందిరమ్మ కాలనీ ఇళ్లు శిథిలావస్థకు చేరాయని వర్షాలు కురిస్తే కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇటువంటి వారికి మరియు గృహాలు లేని దళిత కుటుంబాలకు శాశ్వత నివాసాల నిర్మాణం కోసం ప్రభుత్వ భూమిని కేటాయించడం అవసరమని ఆయన తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలను అరికట్టడంలో అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్ఆర్ అశోక్ డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసినట్లు ఆయన చెప్పారు. ఆక్రమిత భూమిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో దళిత నాయకులు పెంచిపల్లి కృష్ణప్ప, కుమార్, బాల గురవయ్య, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

రిమ్మర్స్ స్కూల్‌లో ఉచిత వైద్య శిబిరం

గంగవరం– ఆంధ్రనాడు, జూన్ 01 : మండలంలోని నడింపల్లి సమీపంలోని రిమ్మర్స్ స్కూల్‌లో సోమవారం 'కృష్ణమ్మ గారి జీవనధార ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం మరియు పౌష్టికా హార పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. ఈ శిబిరంలో పాఠశాలకు చెందిన సుమారు 70 మంది విద్యార్థు లకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ నాగరాజు విచ్చేసి, పిల్లల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి తగిన వైద్య సేవలు అందించారు. అనంతరం విద్యార్థులందరికీ ఫౌండేషన్ తరపున బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందజేశారు. అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణమ్మ గారి జనార్దన్ మాట్లాడుతూ... "పిల్లల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశాంని తెలిపారు. భవిష్యత్తులోనూ ఫౌండేషన్ తరపున ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పీఎంపీ డాక్టర్ చరణ్ రాజ్, పుష్పాల వెంకటేశ్వర్లు, మంజుల, కృష్ణమ్మ గారి చరణ్, మరియు నిరుపమ తదితరులు పాల్గొన్నారు.

మిట్స్ కోశాధికారి నాదెళ్ల లక్ష్మీరాజ్యం మృతి

కురబలకోట–ఆంధ్రనాడు, జూన్ 01: మదనపల్లి సమీపంలోని మదనపల్లి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఉ సైన్స్ (మిట్స్) (మిట్స్) డీమ్డ్ టు బీ యూనివర్సిటీ కోశాధికారిగా వ్యవహరిస్తున్న శ్రీమతి నాదెళ్ల లక్ష్మీరాజ్యం సోమవారం ఉదయం అనారోగ్య కారణాలతో ఆకస్మికంగా మృతిచెందినట్లు యూనివర్సిటీ ప్రతినిధులు తెలిపారు. మిట్స్ వ్యవస్థాపకులు, ఛాన్సలర్ డాక్టర్ ఎన్. విజయ భాస్కర్ చౌదరి సతీమణి అయిన లక్ష్మీరాజ్యం మృతి యూనివర్సిటీ కుటుంబాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఆమె మృతి పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాసంస్థ అభివృద్ధి, పరిపాలనా వ్యవహారాలు, విద్యార్థుల సంక్షేమం కోసం ఆమె అందించిన సేవలు చిరస్మరణీయమని యాజమాన్యం పేర్కొంది. లక్ష్మీరాజ్యం అంత్యక్రియలు బుధవారం మధ్యాహ్నం 3 గంటల తర్వాత మదనపల్లి సమీపంలోని ఋషి వ్యాలీ క్రాస్ వద్ద ఉన్న మిట్స్ ఫార్మ్‌హౌస్‌లో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రతినిధులు, యాజమాన్యం, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, డాక్టర్ ఎన్. విజయ భాస్కర్ చౌదరి కి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

గాలివాన భీభత్సం – నేలకూలిన విద్యుత్ స్తంభాలు

పలమనేరు– ఆంధ్రనాడు, జూన్ 01 : పలమనేరు రూరల్ మండలంలో సోమవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. రూరల్ పరిధిలోని పలు గ్రామాల్లో జనజీవనం స్తంభించిపోయింది. పకీరుపల్లి, కాప్పల్లి, జరావారిపల్లి గ్రామాల్లో గాలివాన ధాటికి పలు చోట్ల చెట్లు విరిగిపడ్డాయి. అలాగే మూడు విద్యుత్ స్తంభాలు నేలకూలడంతో వాహనాల రాకపోకలకు కొంతసేపు తీవ్ర అంతరాయం కలిగింది. పలువురు రైతులకు చెందిన మామిడి తోటల్లో కాయలు భారీగా రాలిపోయాయి. చేతికొచ్చే సమయంలో పంట దెబ్బతినడంతో మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు.

లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

- జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ
- తిరుపతి నియోజకవర్గంలో 18,303 మందికి రూ.8.19 కోట్ల పెన్షన్ల పంపిణీ

తిరుపతి కలెక్టరేట్ –ఆంధ్రనాడు, జూన్ 1 : ఎన్టీఆర్ భరోసా పథకం కింద జూన్ నెల పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం తిరుపతి నగరంలోని దుర్గా నగర్‌లో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక భద్రత కల్పించే ఈ పథకం రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ముఖ్యమైన సంక్షేమ కార్యక్రమాల్లో ఒకటని తెలిపారు. జిల్లాలో ప్రతి నెలా సుమారు రూ.120 కోట్ల మేర పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సకాలంలో పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తిరుపతి నియోజకవర్గంలో 18,303 మంది లబ్ధిదారులకు నెలకు రూ.8.19 కోట్ల మేర పెన్షన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెలా లబ్ధిదారుల ఇంటి వద్దకే పెన్షన్లు అందించడం ప్రభుత్వ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లీన్ అండ్ బ్యూటీఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ శారదాదేవి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మత్స్య శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా రెడ్డయ్య బాధ్యతలు

తిరుపతి కలెక్టరేట్ – ఆంధ్రనాడు, జూన్ 1: తిరుపతి జిల్లా మత్స్య శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా ఎన్. రెడ్డయ్య సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇప్పటివరకు ఈ విభాగంలో గూడూరు అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ ఇన్‌చార్జిగా విధులు నిర్వహించగా, కడప జిల్లా నుంచి బదిలీపై వచ్చిన రెడ్డయ్య పూర్తి స్థాయి డిప్యూటీ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లాలో మత్స్య రంగ అభివృద్ధి, చేపల పెంపకాన్ని ప్రోత్సహించడం, మత్స్యకారుల సంక్షేమ పథకాల సమర్థ అమలు వంటి అంశాలపై సమీక్షించినట్లు సమాచారం. జిల్లాలో మత్స్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఎన్.రెడ్డయ్య తెలిపారు.

మహిళా రిజర్వేషన్లలో బీసీ వాటాకు డిమాండ్

-బీసీ మహిళల హక్కులకు 11% ఉపకోటా ఇవ్వాలని డిమాండ్

తిరుపతి కలెక్టరేట్ –ఆంధ్రనాడు, జూన్ 1: చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసే ప్రక్రియలో బీసీ మహిళలకు ప్రత్యేకంగా 11 శాతం ఉపకోటా కల్పించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు బీసీ మహిళలకు న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ సంఘం ప్రతినిధులు సోమవారం తిరుపతి కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ డే (పీజీఆర్ఎస్)లో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు డా. మస్తానమ్మ మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ల బిల్లుపై దశాబ్దాలుగా చర్చలు జరుగుతున్నప్పటికీ బీసీ మహిళల ప్రాతినిధ్య అంశం ఇంకా తేలలేదని పేర్కొన్నారు. సామాజిక, ఆర్థికంగా వెనుకబడిన బీసీ మహిళలు సాధారణ రిజర్వేషన్ వ్యవస్థలో ఆధిపత్య వర్గాల మహిళలతో సమానంగా పోటీ పడటం కష్టమవుతోందని ఆమె అన్నారు. అందువల్ల మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు ప్రత్యేక ఉపకోటా తప్పనిసరిగా ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. మహిళల సాధికారత కోసం రిజర్వేషన్లు ఎంత అవసరమో, అదే విధంగా బీసీ మహిళల రాజకీయ ప్రాతినిధ్యానికి కూడా ఉపకోటా అంతే అవసరమని ఆమె స్పష్టం చేశారు. బీసీ మహిళలకు న్యాయమైన వాటా కల్పించే దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఖరీఫ్ సీజన్‌కు ముందు రైతు సమస్యలు పరిష్కరించాలి

- తిరుపతి కలెక్టరేట్ వద్ద రైతు సంఘం ధర్నా
- కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, మామిడికి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్

తిరుపతి కలెక్టరేట్ –ఆంధ్రనాడు, జూన్ 1: ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందు రైతులు, కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపుమేరకు తిరుపతి జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో, భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మద్దతుతో సోమవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నప్పటికీ విత్తనాలు, ఎరువులు, సాగునీరు, పంట రుణాలపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. సాగునీటి కాలువలు, చెరువులు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. విత్తనాలు, ఎరువులు నాణ్యంగా మరియు సకాలంలో అందుబాటులో ఉంచాలని, ఎరువుల ధరలను నియంత్రించాలని, పంట రుణాల పరిమితిని పెంచి సులభతరంగా అందించాలని డిమాండ్ చేశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఆర్థిక సహాయాన్ని పెంచి కౌలు రైతులకు కూడా వర్తింపజేయాలని, పంట రుణాల మాఫీపై చర్యలు తీసుకోవాలని కోరారు. మామిడి, వరి, నిమ్మ రైతులకు గిట్టుబాటు ధరలు

కల్పించి అవసరమైతే ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, సాగునీటి కాలువలు, చెరువుల్లో పూడిక తొలగింపు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పి. మురళి మాట్లాడుతూ, రైతుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి తమ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని తెలిపారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని, యూరియా, విత్తనాలను సబ్సిడీ ధరలకు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. మామిడి, నిమ్మ వంటి ఉద్యాన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, అవసరమైతే ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆయన పేర్కొన్నారు.

రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు జి. మునిరత్నం మాట్లాడుతూ, తిరుపతి జిల్లాలో పెద్ద ఎత్తున మామిడి సాగు జరుగుతున్నప్పటికీ రైతులు ధరల సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. తోతాపురి మామిడికి టన్నుకు రూ.18 వేల కనీస ధర, ఇతర రకాల మామిడికి రూ.25 వేల ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. మామిడి బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు కోల్డ్ స్టోరేజీలు, రైపెనింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు బెల్లంకొండ శ్రీనివాసులు, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి, రైతు సంఘం నాయకులు జల్లా విశ్వనాథ్, జనమాల గురవయ్య, గోవింద రెడ్డి, పద్మనాభ రెడ్డి, కొండ రామచంద్రయ్య, శ్రీకాళహస్తి ధనంజయ, ఎన్.డి. రవి, ఏఐటీయూసీ నాయకులు రాధాకృష్ణతో పాటు రైతులు, రైతు సంఘం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



Printed, Published Edited and Owned by M.HARIBABU, Printed at AKSHARA PRINTERS, 1st Floor, SSS Complex, Air Bypass Road, Tirupati Town, Tirupati District, A.P., Published at AKSHARA PUBLICATIONS, Tirupati, Editor : M.Hari Babu , Cell : 9490400684, RNI: 2009/28733